A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 95 గురువారం అక్టోబర్ 12 - 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# బీజేపీ దృష్టి టీడీపి పై పడిందా..?

బీజేపీ దృష్టి టీడీపి పై పడిందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 11:

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు వెనుక ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అస్త్రం ఉందని అందుకు పరోక్షంగా కేంద్రంలోని మోదీ సర్కార్ అండ, సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఈ పని చేయగలుగుతుందా అన్న అనుమానాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. దేశంలో ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచి వాటి ఉనికె లేకుండా చేయాలన్న వ్యూహంలో భాగంగా బిజెపి దృష్టి తెలుగుదేశం పై పడిందా? అన్న అనుమానాలు కలవక మానదు.

కేంద్రంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌ను బలహీనపరచటంపై దృష్టి సారించింది. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని ఇచ్చింది. ఆ దిశగా గణనీయమైన విజయాలనే సాధించింది. కాంగ్రెస్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష హోదాకు అవసరమైనన్ని సీట్లు కూడా రాకుండా ఎన్నికల రణరంగంలో చిత్తుగా ఓడించగలిగింది. రాహుల్‌గాంధీని అసమర్థుడిగా చిత్రీకరించే ప్రచారవ్యూహాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఈ తొమ్మిదేళ్లకాలంలో అనేక అపహాస్యాలను, ఆన్‌లైన్ ట్రోలింగ్‌లను ఎదుర్కొన్న రాహుల్‌గాంధీ ఇప్పుడిప్పుడే ఆ 'అసమర్థుడి' ముద్ర నుంచి బయటపడుతున్నారు. కాంగ్రెస్ విషయంలో అనుకున్న ఫలితాలను సాధించిన బీజేపీ.. దేశంలో బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలను బలహీనపర్చటంపై రెండోదశలో దృష్టి పెట్టింది.

4



## వ్యవస్థలను మేనేజ్ చేసి దొంగ కేసులు పెట్టారు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 11:

ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకుందని చెబుతున్న అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమాల కేసులో టీడీపీ నేత నారా లోకేష్ ను సీఐడీ ఇవాళ వరుసగా రెండోరోజు విచారించింది. లాయర్ సమక్షంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విచారించిన సీఐడీ తమ పని పూర్తి చేసింది. హైకోర్టు లోకేష్ ను ఒక్క రోజు విచారించాలని చెప్పినా సీఐడీ మాత్రం రెండో రోజు కూడా రమ్మని పిలవడం, ఆయన హాజరు కావడం జరిగిపోయాయి. దీంతో విచారణ ముగిసింది.రెండో రోజు సీఐడీ విచారణ ముగించుకుని బయటికి వచ్చి నారా లోకేష్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైకోర్టు ఒక్కరోజు అని చెప్పినా సీఐడీ నోటీసుతో రెండో రోజు కూడా హాజరయ్యానని లోకేష్ తెలిపారు. మొత్తం 6 గంటలపాటు విచారణ చేశారని వెల్లడించారు. నిన్నటి ప్రశ్నలే ఈరోజు అడిగారన్నారు. కొత్తగా ఆధారాలు పెట్టలేదు, ప్రశ్నలు అడగలేదన్నారు. మొత్తం 47 ప్రశ్నలలో ఒకట్రెండు తప్ప అన్నీ నిన్న ఆడిగినవే అని లోకేష్ తెలిపారు.సీఐడీ అధికారులు విచారణలో తన తల్లి భువనేశ్వరి ఐటీ రిటర్న్ ముందు పెట్టారని లోకేష్ తెలిపారు. తన తల్లి ఐటీ రిటర్న్ ఎలా వెళ్లాయనే దానిపై సీరియస్ గా తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితులు కానీ వారి ఐటీ వివరాలు ఎలా బయటికి వచ్చాయి అనే దానిపై ఐటీ అధికారులకు లేఖ రాస్తామన్నారు. తన శాఖకు సంబంధం లేని ప్రశ్నలు పదేపదే అడిగారని లోకేష్ తెలిపారు. జీవో 282 గురించి ప్రస్తావించారని, కోర్టు ఆదేశాలతో 99 మందికి మినహాయింపు ఇచ్చినట్లు చెప్పానన్నారు. లంచ్ కు ముందు తనకు బాహుబలి సినిమా చూపించారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల హెరిటేజ్ భూమి పోతుందన్నారు.

స్కిల్ స్కాం లో కీలకమైన అజయ్ కల్లం, ప్రేమ చంద్రా రెడ్డి ని ఎందుకు ఎఫ్ఐఆర్ లో చేర్చలేదని లోకేష్ ప్రశ్నించారు.విధానపరమైన నిర్ణయం తీసుకున్న చంద్రబాబు ను అరెస్ట్ చేస్తారా? అని అడిగారు. తనకు హెరిటేజ్ తో పాటు అనేక కంపెనీల్లో షేర్లు ఉన్నాయన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసి రాజకీయ కక్షతో చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి గా ఇవ్వాల్సిన సదుపాయాలు జైల్లో ఇవ్వడం లేదన్నారు. 32 రోజుల నుంచి అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు

## లోకేశ్ చేసిన తప్పుకు శిక్షపడటం ఖాయం

- మంత్రి గుడివాడ అమర్నాథ్




టీడీపీ అధినేత చంద్రబాబు ఉన్నది వెల్‌నెస్ సెంటర్లో కాదని, అక్రమాలకు పాల్పడి జైల్లో ఉన్నారని, నేరం చేసినవాళ్లు ఉండేందుకే జైళ్లు పెట్టారని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. బుధవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... దొంగతనం చేసినవారంతా ఒక్కసారితో నిజం చెప్పరన్నారు. డీహైడ్రేషన్ వచ్చినా, దోమలు కుట్టినా జైల్లో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆరోగ్య ఇబ్బందులపై ప్రచారం చేస్తూ సింపథీ కోసం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.సీఐడీ విచారణ తర్వాత లోకేశ్ సెల్ఫ్ సర్టిఫైడ్ మేధావిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. దొంగతనం చేసిన వాళ్లు ఎవరైనా ఒక్కసారి అడిగితే నిజం చెప్పరన్నారు. సంబంధం లేని ప్రశ్నలు అడిగారన్న లోకేశ్ వ్యాఖ్యలపై అమర్నాథ్ స్పందిస్తూ... సీఐడీ వేసే ప్రశ్నలు అమరావతి భూముల స్కాం చుట్టూనే తిరుగుతాయన్నారు. అంతేకానీ లోకేశ్ కుటుంబం యోగక్షేమాల గురించి కాదని సెటైర్ వేశారు. హెరిటేజ్ కోసం అమరావతిలో పద్నాలుగు ఎకరాలు కొనుగోలు చేసినప్పుడు లోకేశ్ ఎందుకు సంతకం పెట్టారు? అని ప్రశ్నించారు. మేధావిలా మాట్లాడినంత మాత్రాన చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరన్నారు. లోకేశ్ తప్పుకి శిక్షపడ్డం ఖాయమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు తప్పు చేశాడని కోర్టు నమ్మింది కాబట్టే చంద్రబాబు ఇంకా జైల్లో ఉన్నారన్నారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 11:

ఎన్నికల సమీపిస్తున్న వేళ పార్టీ పరంగా దూకుడు మీదున్న వైఎస్ జగన్. పరిపాలనాలోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంఖ్యా పథకాలు అమలు చేస్తున్న జగన్ ఇప్పుడు నిరుద్యోగులపై దృష్టి సారించారు. కోవిడ్ కారణంగానూ, రాష్ట్ర విభజన కారణంగానూ జీవితంలో విలువైన సమయాన్ని యువత కోల్పోయిందని, ఫలితంగా నిరుద్యోగులకు ఇబ్బంది కలిగిందని జగన్ సర్కార్ భావించిందని తెలుస్తుంది.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా%ా% వయసు మీరిన నిరుద్యోగులకు మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత అవసరమైన సంచలన నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ), ఇతర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు నేరుగా భర్తీ చేసే నాన్ యూనిఫాం పోస్టులు, యూనిఫాం పోస్టులకు అభ్యర్థుల వయో పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం పెంచింది.త్వరలోనే డీఎస్సీతో పాటు మరికొన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నాన్ యూనిఫాం పోస్టులకు అభ్యర్థుల వయోపరిమితిని 34 నుంచి 42 సంవత్సరాలకు పెంచింది.ఇదే సమయంలో యూనిఫాం పోస్టులకు ప్రస్తుతం ఉన్న వయోపరిమితికి అదనంగా రెండు సంవత్సరాలను పెంచింది. ఈ వయోపరిమితి పెంపుదల వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు వర్తిస్తుందని తెలిపింది. కొంత కాలంగా ప్రభుత్వం డీఎస్సీతో పాటుగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ పైన కసరత్తు చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.ఈ మేరకు త్వరలోనే నిర్ణయం వెలువడుతుందనే అంచనాలు ఉన్నాయి. సరిగ్గా ఈ సమయంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇది వయసుపైబడింది అని నిరాస పడుతున్న నిరుద్యోగులకు వరం అనే చెప్పుకోవాలి!

# చంద్రబాబుకు ఆ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ అక్టోబర్ 11

ఐఆర్‌ఆర్ కేసులో టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకు స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఏపీ హైకోర్టు బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకు ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో స్వల్ప ఊరట లభించింది. ఐఆర్‌ఆర్ కేసులో ఏపీ హైకోర్టు బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. వచ్చే సోమవారం వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక, అంగళ్లు కేసులో రేపటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.

కాగా, ఏపీలో సంచలనం సృష్టించిన ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసులో పోలీసులు చంద్రబాబును నిందితుల జాబితాలో చేర్చారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఐఆర్‌ఆర్, అంగళ్లు కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం.. చంద్రబాబుకు స్వల్ప ఊరట కల్పించింది. ఐఆర్‌ఆర్ కేసులో వచ్చే సోమవారం వరకు, అంగళ్లు కేసులో రేపటికి వరకు అరెస్ట్ చేయవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.



# 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
నంద్యాల పట్టణంలో ని 7వార్డు ఫరూక్ నగర్ లో కౌన్సిలర్ కలాం భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుండి వచ్చిన డ్రైనేజీ సమస్యల ను ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి కి ప్రజలు వివరించడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారుల ను ఆదేశించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ఇచ్చిన మాటను నేడు నూతన డ్రైనేజీలను 20 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ప్రారంభించారు వార్డు ప్రజలు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నంద్యాల పట్టణంలో 7వార్డు ఫరూక్ నగర్ కు సంబంధించి గతంలో గడపగడప మన ప్రభుత్వంలో భాగంగా ఇక్కడ ప్రజలు వారి యొక్క సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగింది ముఖ్యంగా ప్రజలు కాలువలు లేక చాలా ఇబ్బంది గా వున్నాయని చెప్పారు మేం కూడా గడపగడప పూర్తి అయిన వెంటనే మొదలుపెట్టి చేయిస్తామని మాట చెప్పిన ప్రకారం ఈరోజు 20 లక్షల రూపాయలతో ఫరూక్ నగర్ లో కేవలం కాలువలకే కేటాయించడం జరిగింది ప్రజలకు ఇచ్చిన మాట ను నేడు నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు

ముఖ్యంగా ప్రతి వార్డులో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన తర్వాత 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అందులో వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నమని ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసి నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి కి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నంద్యాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావలి ,ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు కౌన్సిలర్స్,కలామ్ బాషా, సమ్మద్, వైసిపి నాయకులు గన్నికరిమ్, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బీకేసింగ్ వెంచర్ అక్రమాలపై విచారణ జరిపించాలి.

**-ఆక్రమించిన భూమిని స్వాధీనం పరుచుకోవాలి.**

**-అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**



ఆంధ్ర ప్రగతి పాణ్యం అక్టోబర్ 11:
మండల పరిధిలోని కౌలూరు గ్రామంలో బికే సింగ్ వెంచర్ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ బుధవారం పాణ్యం తాసిల్దార్ కార్యాలయంలోని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డికి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ అగ్రశ్రేణి రియల్ ఎస్టేట్స్ సంస్థ వారు తిరుమలగిరి గ్రీన్ సిటీ పేరుతో గ్రామ పరిధిలో వెంచర్ వేయడం జరిగిందన్నారు. బీకేసింగ్ వెంచర్ మొదలు పెట్టాక పూర్వపు దారులు కూడా మాయం చేయడం జరిగిందన్నారు. ఈ వెంచర్ల వాగు కాలువ మరియు ప్రభుత్వ భూములు సుమారు నాలుగు ఎకరాలకు పైనే బికే సింగ్ ఆక్రమించుకున్నారన్నారు. సర్వేనెంబర్ 400 జుర్ర వాగు సంబంధించిన భూమి సర్వే నెంబర్ 418/%ఎ% ప్రభుత్వ భూమి,సర్వే నెంబర్ 423 కాల్వ భూమి కూడా ఆక్రమణకు గురైందన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామ విఆర్వో, మండల సర్వేయర్,ఆర్ఐ,తాహసిల్దార్, ఇరిగేషన్, వెంచర్ అప్రూవల్ ఇచ్చిన కూడా వారు ముడుపులు తీసుకుని బికే సింగ్ కు సహకరించారన్నారు. అడంగల్ రికార్డులో బికే సింగ్ కు 45.44 ఎకరాలు మాత్రమే హక్కుగా ఉంటే వారి వెంచర్ స్థానంలో 49 ఎకరాలకు పైగా ప్లాన్ చూపించడం జరిగిందన్నారు. వారి హక్కు భూమి గాకుండా మిగతా భూమి ఎక్కడిదో రెవెన్యూ అధికారులే తేల్చాలన్నారు. సర్వేనెంబర్ 400 లో జుర్రవాగు 14 ఎకరాలకు పైగా ఉంటే అందులో దాదాపు 3 ఎకరాలకు పైగా ఆక్రమించుకున్నారన్నారు. మిగిలిన ప్రభుత్వ భూమిలో కూడా మట్టి తవ్వకాలు జరపడం జరిగిందన్నారు. సర్వేనెంబర్ 423లో ఒక ఎకరాకు వరకు వాగును తన వెంచర్లోకి కలిపేసుకున్నారన్నారు. 425 సర్వే నెంబర్ భూమిని కూడా అన్యాక్రాంతం చేయడం జరిగిందన్నారు. ఆక్రమించిన ఈ భూములకు ఇతర సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి ప్లాట్లు విక్రయానికి మొదలు పెట్టారన్నారు. కానీ పొజిషన్లో ఈ వాగు భూములు ఉన్నాయన్నారు. సర్వేనెంబర్ 400 లో పార్క్ ప్లేసు చూపించడం జరిగిందన్నారు. 423,425 సర్వే నెంబర్ లలో ప్లాట్లు వేశారన్నారు. ఈ మూడు సర్వే నెంబర్లను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. బీకేసింగ్ ఆక్రమించిన భూమిని ప్రభుత్వం సాధీన పరుచుకొని,అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు లేకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,ఏఐవైఎఫ్ నాగరాముడు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సదరం స్లాట్ సమస్యలను పరిష్కరించండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
వికలాంగులకు సదరం సర్టిఫికెట్స్ కొరకు సదరం స్లాట్స్ బుక్ చేసుకునే0దుకు ప్రభుత్వం ఈనెల 7వ తేదీన అవకాశం కల్పించింది కానీ ఎక్కడ కూడా సదరం స్లాడ్స్ బుక్ కాలే దని, అక్కడక్కడ వీహెచ్, హెచ్ హెచ్ తప్ప ఆర్థోపెడిక్ వికలాంగులకు ఒక్కటి కూడా సదరం స్లాట్ బుక్ కాక వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని డిజై బుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు.

స్థానిక జగజ్జనని నగర్ డిజైబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయంలో వికలాంగుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వము మూడు నెలలకు ఒకసారి సదరం క్యాంపులు నిర్వహిస్తుందని, ఈనెల 7వ తేదీన విడుదల చేసిన సద రం క్యాంపులో ఒక్క సర్టిఫికెట్ అయిన కూడా వికలాంగులు అప్లై చేసుకోలేకపోయారని అన్నారు. సర్వర్ పని చెయ్యని కారణంగా, కొన్నిచోట్ల వెయిటింగ్ లిస్టులో ఉన్న కారణంగా చాలామంది వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని వెయిటింగ్ లిస్టులో పడినప్పటికీ వారికి మెసేజ్ వచ్చే టైం లో వారికి తెలియక మరియు నిరక్షరాశు లు కావడం వల్ల వాళ్లు సదరం సర్టిఫికెట్లకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి చిన్న చిన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, సదరం క్యాంపులను మూడు నెలలకు ఒకసారి కాకుండా ప్రతినెల సదరం క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో డిజైబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్, జిలాని, ముస్తఫా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కంభం లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రకాశం జిల్లా
కంభం మండలం లోని కందులాపురం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, కొత్తపల్లి జ్యోతి, యండిఓ ప్రసాద బాబూ .బేస్తవారపేట డాక్టర్ పృధ్వీ రాజు. కంభం పట్టణం లోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రారంభించటం జరిగింది అమరావతి నుండి %జ వీ% జగన్ మోహన్ రెడ్డి జగన్నన్న సురక్ష పోగ్రాం గురించి ప్రసగించిన విడియో ద్వారా ప్రజలకు చూపించటం జరిగి%శీ%ది. ఈ అవకాశాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని ప్రజానీధులు డాక్టర్లు పిలుపునిచ్చారు






# సోషల్ మీడియాలో అసత్యాల ప్రచారం చేస్తున్న వారిపై కఠిన తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దీక్షలు విరామం ఇవ్వాలని తెలియజేయడంతో నంద్యాలలో జరుగుతున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు విరామం ఇవ్వడం జరిగింది. సోషల్ మీడియా లో ఫేస్ బుక్ లో ఈరోజు తెలుగుదేశం పార్టీ దీక్ష శిబిరం టెంట్ హౌస్ డబ్బులు ఇవ్వలేదని చేసిన పోస్ట్ అవాస్తవం అని సిరి సప్లైర్స్ ఓనర్స్ నంద్యాల జిల్లా డి.ఎస్.పి కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.తప్పుడు ప్రచారాలు,దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆదేశిస్తే 42 వార్డ్ ల్లో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని,సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు,దుష్ప్రచారాలు చేసిన వారి వెనకాల ఉండి ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పరి సురేష్ కుమార్,ఉప్పరి సుబ్రహ్మణ్యం,మునిసిపాల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి నంద్యాల డి.ఎస్.పి గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

# మహానంది విద్యుత్ స్టేషన్ తనిఖీ చేసినఏడి ఎడి సతీష్.



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 11:
మహానంది క్షేత్రంలో ఉన్నటువంటి విద్యుత్ సబ్స్టేషన్ను నంద్యాల రూరల్ ఏడి సతీష్ కుమార్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. విద్యుత్ సబ్స్టేషన్ నుండి వ్యవసాయ రంగానికి అందిస్తున్న విద్యుత్ సరఫరా పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కానీ వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో కానీ ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ఏఈ లేదా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ పరిష్కారం కానీ వాటిని ఉన్నతాధికార దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థలో సాంకేతిక కారణాలు తలెత్తడంతో రెండు రోజుల నుంచి విద్యుత్కు అంతరాయం కలుగుతుంది అన్నారు. రెండు మూడు రోజులు అనంతరం వ్యవసాయానికి మరియు పూర్తిగా విద్యుత్ సరఫరా అందించడంతోపాటు గృహ అవసరాలకు కూడా ఎలాంటి అవాంతరం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది అన్నారు. రైతుల వ్యవసాయ విద్యుత్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెచ్ వి డి సి పనులు అక్కడక్కడ నిలిచిపోయాయని రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రశ్నించగా ప్రస్తుతం దీనికి సంబంధించి పునరుద్ధరించడానికి అనుమతులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ఈ తనిఖీల్లో ఏ ఈ ప్రభాకర్ రెడ్డి జె ఏ ఈ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు అదనపు పని భారం తగ్గించాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లకు అదనపు పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య తెలిపారు.డిఎంహెచ్ఓ కు వినతి పత్రం లో పాల్గొన్నవారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఉన్నారు. అనంతరం పి సుంకయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత అనేక సంవత్సరాల నుండి గ్రామీణ పట్టణ వార్డులలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం సక్రమంగా నిర్వహిస్తున్నారు అయితే సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ఆశా వర్కర్లను బదిలీ చేసి ఏఎన్ఎంలు చేసే పనులు పూర్తిగా ఆశ వర్కర్స్ చేస్తున్నారు అని అన్నారు. ఏఎన్ఎంలు చేయాల్సిన అనేక యాప్లు ఎన్సీడీసీ డి ఫీవర్ కేసు టేకింగ్ ఆరోగ్యశ్రీ విద్యార్థుల యం బి హైటు వెయిట్ ఆరోగ్య సురక్ష యుతిన్ యాప్ అనేక యాప్లు ఆశ వర్కర్స్ చేస్తున్నారు వ్యాక్సిజన్ బాక్సులు తీసుకుని తీసుకుపోవాలి ఇన్ని చేసిన ప్రజల్లో పనిచేస్తున్నప్పుడు అసభ్యకరంగా మాట్లాడడం జీతాలు చేస్తాం కంప్లైంట్ చేస్తాం అని బెదిరించి మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు వీటిని పరిశీలించి ఆశా వర్కర్స్ ఏఎన్ఎంలతో మాట్లాడి పని భారం తగ్గించి వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అనేక సమస్యలు పరిష్కరించాలని డిఎంహెచ్వో ని కోరడం జరిగిందని అన్నారు. లేని పక్షంలో ఆశా వర్కర్స్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు

# కళాకారుల పాదయాత్రలకు సన్నద్ధం కావాలి.

## -ప్రజానాట్యమండలి శాఖ పిలుపు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
దేశంలో శాంతి, సోదర భావాన్ని ప్రజల మధ్య పెంపొందించుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య లు తెలియజేశారు. బుధవారం విజయవాడ దాసరి భవన్ లో జరిగిన రాష్ట్ర ప్రజానాట్యమండలి ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పలు అంశాల పైన చర్చించి ఈ నిర్ణయాన్ని చేశారు. ఐ పి టి ఏ జాతీయ కార్యవర్గం పిలుపుమేరకు గాంధీ జయంతి రోజున కేరళలో ప్రారంభమైన కళాకారుల పాదయాత్రలకు కొనసాగింపుగా ఆంధ్రప్రదేశ్ లో పలు పట్టణాలలో స్థానిక కళాకారులందరినీ సమీకరించుకొని దేశ సమైక్యత కోసం కళాకారులందరూ పాదయాత్ర చేయనున్నట్లు వారు తెలిపారు. భిన్న సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కలిగిన భారత దేశంలో ఆధిపత్య భావజాలం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల మధ్య సఖ్యతను పెంపొందించడానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు ప్రధానంగా విజయవాడ, గుంటూరు, తిరుపతి, ఒంగోలు, విశాఖపట్నం, రాజమండ్రి , కర్నూలు తదితర ప్రదేశాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడానికి పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర బాధ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద కార్పొరేట్ శక్తుల దోపిడి విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల మధ్య వైశ్యామ్యా లు మతపరమైన విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన సోదరి భావాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రజానాట్యమండలి కళాకారులు పై ఉందన్నారు. ఐ పి టి ఏ జాతీయ కార్యదర్శి గని




మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కళాకారులు ఈ పాదయాత్రలను నిర్వహిస్తున్నారని గాంధీ జయంతి నాడు ప్రారంభమై ఆయన వర్ధంతి జనవరి 30 న ఈ కార్యక్రమాలు ముగుస్తాయన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆ రామకృష్ణ, ఆర్ పిచ్చయ్య, కే నాగరాజు, ఆరేటి రామారావు, గుర్రప్ప, శివయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11: శ్రీ రామకృష్ణ డిగ్రీ %డ% పీజీ కళాశాల నందు బుధవారం నాడు అంతర్జాతీయ బాలిక దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణ రెడ్డి మరియు ఎస్టేట్ మ్యానేజర్ ప్రగతి గారు హాజరయ్యారు. జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో బాలికల పరిస్థితులు, మరియు సమాజంలో వారు పోషించే పాత్రల గురించి వివరించారు. బాలికల అవసరం సమాజానికి ఎంతో ఉందని వారిని చదివిస్తే ఎందరో గొప్పవారిగ తీర్చిదిద్దబడతారని తెలిపారు. బాలురు మరియు బాలికలకు సమానమైన హక్కులు ఉండాలని బాలికలు వారి హక్కులను తెలుసుకోవాలని అవి అతిక్రమించినప్పుడు వారు వాటిని తిరిగి తెచ్చుకోగలగాలని వాటికోసం అవగాహన సదస్సులను నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిదీ అని తెలిపారు.
ఎస్టేట్ మేనేజర్ ప్రగతి మాట్లాడుతూ తన నిజ జీవితంలో జరిగిన సంఘటని పంచుకున్నారు. గత సంవత్సరాలతో పోలిస్తే నేటి 21వ శతాబ్దంలో బాలికల పరిస్థితి ఎంతో మెరుగుపడిందని, బాలికలపై జరిగే హింస ప్రయత్నం, ఆటపట్టించడం, గృహహింస, అత్యాచారాలు ఇంకా తగ్గవలసి ఉందని తెలిపారు. బాలికలు చదువుకొని స్వతంత్రంగా ఉండగలగాలని అప్పుడే వారికి అన్ని లభిస్తాయి అని తెలిపారు.వీటన్నిటికీ ముందుగా వారికి తెలియజేయాలని వారిని ప్రోత్సహిస్తే వారి నుండి ఎంతోమంది గొప్ప స్థాయికి చేరుతారని ముగించారు.
మరియు కళాశాల ఉపాధ్యాయుని - ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎందరో గొప్ప స్త్రీల గురించి వివరించారు. గత కాలంలో సావిత్రిబాయి పూలే చేసిన ఎంతో కృషి నేటి స్త్రీలకు స్ఫూర్తి అని తెలిపారు. ఆడపిల్ల అనేది నిజమైన బహుమతి అని చెప్పారు. ప్రభుత్వం మొదలు పెట్టిన బేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమం గురించి తెలిపారు. అదేవిధంగా స్త్రీలు ఎక్కడైతే పూజింపబడతారో, అక్కడ దేవతలు సంచరిస్తారు అని తెలిపారు.
ఇంకా కొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ



బాలికల హక్కుల గురించి, సమాజంలో వారికున్న స్థాయి గురించి, ఇంకా మనం తెలుసుకోవాల్సిన సమానత్వం గురించి తెలిపారు. మనం ఇకపై ఇలాంటి బాలికల దినోత్సవం మరియు మహిళల దినోత్సవాలు జరుపుకోవలసిన పరిస్థితి ఉండకూడదని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా ఎన్సిసి క్యాడేట్స్, బాలికలు పడుతున్న కష్టాలపై నృత్యాన్ని చక్కగా ప్రదర్శించారు. చివరిగా ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలపనతో ముగిసింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన బనగానపల్లె ఎమ్మెల్యే.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 11:
బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామంలో 1 కోటి 85 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంబించిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిగారు,జిల్లా వైద్యాధికారి వెంకట రమణ.
పాల్గొన్న వైయస్సార్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి , అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, బనగాననపల్లి మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, టంగుటూరు ప్రాథమిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు, డాక్టర్ సోహెల్ బాబు, బనగానపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి, కుర్నీ సంఘం రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ మెటికల శ్యామలాదేవి, టంగుటూరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, హనుమంత రెడ్డి, పెద్ద శివారెడ్డి, కానాల నాగేశ్వర్ రెడ్డి, ఎంపిటిసి మహానంద రెడ్డి, సర్పంచ్ సూర్య నాగ మద్దిలేటి, దండే సుబ్బలక్ష్మి రెడ్డి, గొల్ల బాల సుబ్బన్న, కాజుబేగ్ ,కన్వీనర్లు దేశం సురేష్ రెడ్డి, భీమిరెడ్డి జనార్ధన్ రెడ్డి, డి హుస్సేన్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతమైన టంగుటూరు గ్రామంలో ఒక కోటి 85 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. కార్పొరేటు స్థాయిలో అందించే వైద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు సైతం విలేజ్ హెల్త్ క్లినిక్



సెంటర్లను ఏర్పాటు చేసి మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని పేదల ముంగిట వద్దకే అందించడం జరుగుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం డాక్టర్లు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఇలాంటి ముఖ్యమంత్రిని ఎక్కడ మరెవరు కూడా చూడలేదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ మనం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని అప్పుడే ఇంకా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

## దూదేకుల సింహగర్జనను

# విజయవంతం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
అక్టోబర్ నెల 29న గుంటూరులో జరిగే దూదేకుల సింహగర్జనను విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించిన నంద్యాల జిల్లా దూదేకుల సంఘం నాయకులు. నంద్యాల పట్టణంలోని నూరు నర్సింగ్ హోమ్ ఆవరణంలో ఈనెల 29న గుంటూరులో జరిగే దూదేకుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో నంద్యాల జిల్లా స్థాయి దూదేకుల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల సంఘం నాయకులు వాసవి దస్తగిరి, ఆదాం సాహెబ్, సోమశేఖర్ తదితరులు తెలిపారు.
దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబు అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో గుంటూరు మహాసభకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అధ్యక్షులు దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి, ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ హుస్సేనప్ప , బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్.బాబన్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇంతవరకు దూదేకుల వారు ఉమ్మడి రాష్ట్రంలో ఎవరు కూడా చట్టసభలలో ప్రవేశించలేదని, ఈసారి దూదేకుల వారికి చట్ట సభల్లో లో అవకాశం కల్పించిన పార్టీలకు మద్దతు ఇస్తామని, అన్ని రాజకీయ పార్టీలు వారికి కనీసం రెండు ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలని పిలుపునిచ్చారు.
ఈసారి దూదేకుల వారికి అన్యాయం చేసిన అన్ని పార్టీలకు తగిన గుణపాఠం తెలుపుతామన్నారు.
ఈ కార్యక్రమంలో సంజామల మాజీ జెడ్పిటిసి చిన్నబాబు, డోన్ అబ్దుల్లా, జకీర్, రహిమాను, ఎర్రగుంట్ల పుల్లయ్య, వెస్టన్ టైలర్ దస్తగిరి, ఆళ్లగడ్డ దత్తు, కాసిము, చాగలమర్రి బ్రహ్మయ్య, గోస్పాడు హుసేని, కరిమిద్దేల డాల్ స్వామి, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్ , అవుకు బాలమదిలేటి, బండి ఆత్మకూరు మండలం మాజీ ఉపాధ్యక్షులు బాల హైసెని, నందికొట్కూరు గుండు సాహెబ్, కోలిమిగుండ్ల అబ్దుల్ ఖాదర్, కోవెలకుంట్ల గండి బాబు , దస్తగిరి తో పాటుగా జిల్లాకు చెందిన సుమారు 100 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# గిరిజనుల భూ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:
అట్టడుగున ఉన్న గిరిజనుల భూ సమస్యల పైన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.బుధవారం విజయవాడలో జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ కి భూ సమస్యల పరిష్కారం కొరకై గిరిజనులు పడుతున్న అవస్థలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక మాట్లాడుతూ అడవి తల్లినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న గిరిజనుల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి అభివృద్ధికి ఎలాంటి కృషి చేయడం లేదని కమిషన్ దృష్టికి తీసుకొచ్చామన్నారు 40 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటూ ఇప్పటికీ ఆ పొలంలో అనుభవంలో ఉన్న గిరిజనులకు ఇంతవరకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్లైన్ రికార్డులో నమోదు చేయకుండా రెవెన్యూ అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు తాసిల్దార్ కార్యాలయాల్లో చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదన్నారు. సాగులో మేముంటే ఆన్లైన్లో వేరొకరికి ధ్రువపత్రాలు సృష్టించి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. అన్ని మండలాల పరిస్థితి ఇలాగే ఉందని ఈ విషయంపై ఎస్టి కమిషన్ చాలా సీరియస్గా తీసుకొని అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులకు సర్వహక్కులు కల్పించాలని కోరారు.

# రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు అక్టోబర్ 11:
చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో గోస్పాడు గ్రామం లో మండల,గ్రామ నాయకులతో,కార్యకర్తలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మాజీ మాజీ భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ...చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు ఎన్నో రకాల మేలు జరిగిందని, అప్పటి టిడిపి ప్రభుత్వంలో తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మించి రైతుల పొలాలను సస్యశ్యామలం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో జిల్లాలో ఎన్నో ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు.విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారని, జగన్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను అంత కూడా మేనేజ్ చేసి ఇంకా బాబు గారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో,కక్షపురితంగానే ఆయనను బయటికి రాకుండా చేసారని అందరూ భావిస్తున్నారు.ఇప్పుడు ప్రతి గ్రామ గ్రామాలనుంచి ప్రతి ఒక్క కార్యకర్త చంద్రబాబు నాయుడుకి సపోర్ట్ గా మేమంతా ఉన్నామని ముఖ్యంగా మహిళలు కూడా రోడ్ల పైకి వచ్చి బాబు కి సపోర్ట్ తెలియాయజేస్తున్నారు.
సైకో సిఎం పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లి పోయింది, వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను ఎండ గట్టిన వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ లకు పాల్పడుతున్నారని అన్నారు.కేవలం జగన్ రెడ్డి అవినీతి పరుడనీ ఆ మచ్చను నారా చంద్రబాబు నాయుడు గ పై వేయాలనే దురుద్దేశంతోనే ఈ అక్రమ అరెస్ట్ లకు పాల్పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ కి ప్రజలే ఓటు సరైన గుణపాఠం చెబుతారు.
ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ ఏరాసు చంద్ర శేఖర్ రెడ్డి, సర్పంచ్ బలన్న, గోస్పాడు గ్రామ నాయకులు శ్రీనివాసులు, శివప్రసాదురెడ్డి, విశ్వనాధ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి,తులసి రెడ్డి మరియు గోస్పాడు మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ సెంటర్లో కల అమరజీవి పొట్టి శ్రీరాములు పార్కులో తర్లపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ బాబు సహాయ సహకారాలతో పొట్టి శ్రీరాములు పార్కులో గల చెత్తాచెదారాలను, ట్యాంక్ ఆవరణలో గల కాలువలలో చెత్తాచెదారాలను తొలగించారు, అనంతరం పార్క్ ఆవరణలో గల ఆంధ్ర రాష్ట్ర అవతరణ పితామహుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి తొలుతగా పూలమాలను వేశారు అనంతరం మొక్కలను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది మొక్కలను నాటారు అనంతరం 100 మొక్కలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ చెట్లను నాటడం వల్ల అవి మన చుట్టూ ఉంటూ వాటి ఉనికిని కాపాడుకుంటూ మానవాలికి అన్ని విధాల మేలు చేస్తాయని పరిసరాల శుద్ధి కోసం, వాతావరణ నైర్మల్యం కోసం, అనేక జీవకోటి మనుగడకు అవసరమైన ప్రాణవాయువుకోసం మొక్కలను నాటాల్సిన ఆవశ్యకత అందరిపైన ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో నెహ్రూ యూత్ అధ్యక్షులు పుల్లయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఏసీ బా, క్యాషియర్ అనూష,సిబ్బంది శ్రీనివాసులు,ప్రసాదు,నాగేశ్వరరావు,వనిత క్లబ్ సభ్యులు రత్తమ్మ సూర్య సువర్ణ విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:

నంద్యాల మండల పరిదిలోని 128 ప్రభుత్వ పాఠశాలకు మద్యాహ్న భోజన పథకం నిర్వహణకు వంటసామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందజేసే నాణ్యమైన జగనన్న గోరుముద్ద మద్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వంట ఏర్పాటు, విద్యార్థులకు వడ్డించేందుకు వంట సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నంద్యాల మండల పరిదిలోని 128 ప్రభుత్వ పాఠశాలలకు వంటసామాగ్రిని బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం అవరణంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిల్పార వి రెడ్డి ఆయా పాఠశాలల బాధ్యులు పంపిణీ చేశారు. అలాగే టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన క్లీనింగ్ మెటీరియల్లు, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకుగాను వారికి క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాధించేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అహర్నిషలు కృషిచేస్తుందన్నదానికి నేడు పంపిణీ కార్యక్రమమే



నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారికి పౌష్టికాహారం అందించేందుకు, వంట నిర్వహణ అవసరమైన నాణ్యమైన వంట పాత్రలను అందించడం జరిగిందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన క్లీనింగ్ మెటీరియల్ అందజేశామన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలని, వారిని ప్రోత్సహిస్తూ మండల పరిదిలోని 93 ప్రభుత్వ పాఠశాలలకు క్రీడాసామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాదించేందుకు కృషిచేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వ్యావసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డిడ్డి, ఎంఈఓ బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ప్రభుత్వంలో ప్రతి "గడపకూ" అభివృద్ధి - ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్11:

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 27 వార్డు దేవ నగర్ 2 లో 153 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డ్ కోఆప్షన్ సభ్యులు శోభారాణి వార్డు ఇన్చార్జ్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతునయన్న అంశంపై ప్రజలను ఎమ్మెల్యే ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ మోహన్ రెడ్డి పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం అభివృద్ధిని గాలికి వదిలేసిందని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల అభివృద్ధి జరుగుతుందని జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే రావడంతో ప్రజలు ప్రతి వార్డులో ప్రతి గ్రామంలో అర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.

నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, వైస్ చైర్మన్ ఫామ్ షావలి ,పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్ ,జిల్లా కల్చరల్ వింగ్ అధ్యక్షుడు టి వి రమణ,



కోఆప్షన్ సభ్యులు సలాంముల్లా, వైసిపి కౌన్సిలర్లు పున్న రాజేశ్వరి, అనురాధ, సావిత్రమ్మ, సాదిక్ భాష, మేష చంద్రశేఖర్, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, గాన్ని కరీం, ప్రదీప్ రెడ్డి, వార్డు వైసిపి నాయకులు కారు రవికుమార్ ,బి ఇమ్మానియేల్, ముత్తయ్య, ఎస్ రవికుమార్, కరీముల్లా, మోహన్, సనత్ ,ఈశ్వర్ ,శ్రీను, అఖిల్, శివ, ఇర్ఫాన్, కులాయి భాష ,మరియు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : కాట శ్రీనివాస్ గౌడ్





పుస్టేట్ బ్యూరో 11 అక్టోబర్

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జిన్నారం మండలం అండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మంచి రోజులు దగ్గరలోనే. ఉన్నాయని వ్యాఖ్యానించారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తెలిపారు. కనీసం 10 ఏళ్లలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దయనీయ పరిస్థితి నెలకొంది అన్నారు. డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజలను వంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లే కనిపిస్తున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ ద్వారా 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యము, రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, 500 రూపాయలకు గ్యాస్, రేషన్ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ, సొంత ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, రైతు కూలీలకు మరియు భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం, ప్రజల సంక్షేమం కోసం అందించే పథకాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల్ ప్రెసిడెంట్స్ వడ్డె క్రిష్ణ, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, జనరల్ సెక్రటరీలు సత్యనారాయణ, లక్ష్మణ్, క్రిష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు ఎప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సంగారెడ్డి జిల్లా కన్వినర్ వాజీద్, మాజీ ప్రెసిడెంట్ వీరారెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, అసెంబ్లీ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జిన్నారం ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ సాయిలు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, మైనారిటీ ప్రెసిడెంట్ సాజీద్, జయశంకర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్, ఉప సర్పంచ్ లు రమేష్, రవి, రవి గౌడ్, వార్డ్ మెంబెర్స్ శ్యామ్ సుందర్, దుర్గేష్, నాయకులు రాజు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ చారీ, మల్లేశం, శ్రీశైలం, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు

# బీజేపీ దృష్టి టీడీపి పై పడిందా..?

మోదీ హయాంలో తొలినుంచీ చూస్తున్నదేమిటంటే, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఎటువంటి మొహమాటాలు, పార్లమెంటరీ సంప్రదాయాలు, నిబంధనలు పట్టించుకోకుండా ముందుకు వెళ్లటమే. సమాజంగానీ, ప్రపంచంగానీ ఏమనుకుంటుంది అన్న భయం మచ్చుకైనా కానరాదు. అంటే, పూర్వకాలంలో రాజులు అశ్వమేధయాగం జరిపిన విధంగా అన్నమాట. ఆ అశ్వం ఎక్కడెక్కడికి వెళ్తే ఆ ప్రాంతమంతా రాజుదే. 'నాకు లొంగి సామంతుడిగా ఉంటావా? యుద్ధంలో చస్తావా?' రెండే రెండు ప్రత్యామ్నాయాలు. ప్రాచీనత పట్ల ఎంతో అనురక్తి ఉన్న ఆర్ఎస్ఎస్ ముద్దుబిడ్డ బీజేపీ ఈ ఆధునికకాలంలో కూడా వాటిని పాటిస్తోంది. చట్టబద్ధపాలనగానీ, న్యాయస్థానాలుగానీ, పౌరసమాజం విమర్శగానీ, అంతర్జాతీయంగా నగుబాటు కావటంగానీ ఇవేవీ దానికి పట్టవు. లొంగకపోతే ఈడీలు, బేడీలు, జైళ్లు. ప్రత్యర్థి శిబిరంలోని ప్రాంతీయపార్టీలనే కాదు, తమ ఎన్డీఏ శిబిరంలోని పార్టీలనూ డొల్ల చేయటంపైనా అది దృష్టి పెట్టింది. ఎన్డీఏలోనే ఉన్న అన్నాడీఎంకే తొలిగా అలా దెబ్బతిన్నది. జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ శశికళ కేంద్రంగా బలోపేతం అవుతున్న దశలో, ఆమెను అరెస్టు చేయించి పళనిస్వామి, పన్నీర్సెల్వం మధ్య ఆ పార్టీ రెండుగా చీలే పరిస్థితులను సృష్టించింది బీజేపీ. తమిళనాడులో బలమైన రాజకీయ పార్టీ అయిన అన్నాడీఎంకే నేడు ఉనికి కోల్పోయే పరిస్థితుల్లో ఉంది. ఇక పంజాబ్లో శిరోమణి అకాలీదళ్నూ బలహీనపరిచే ప్రయత్నాలు చేయడంతో ఎన్డీఏతో ఉన్న 24 ఏళ్ల బంధాన్ని తెంచుకొని అకాలీదళ్ బయటకు వచ్చింది. తర్వాత దశలో బీజేపీ చూపు మరో చిరకాల మిత్రపక్షమైన శివసేనపై పడింది. ఎన్డీయేను వీడి కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వాన్ని, పార్టీని అస్థిరపర్చటానికి బీజేపీ చేయని ప్రయత్నం లేదు. చివరకు ఏక్నాథ్శిండేతో శివసేనలో చీలిక తెప్పించి, ఉద్ధవ్ ప్రభుత్వాన్ని కూల్చటమేగాక, తాజాగా మరో ప్రాంతీయపార్టీ ఎన్సీపీని అజిత్పవార్ ద్వారా చీల్చి శరద్ పవార్ను దెబ్బతీసింది. బిహార్లో మిత్రపక్షంగా ఉన్న జేడీయూలోనూ బీజేపీ తిరుగుబాటును ప్రోత్సహించింది. అయితే, బీజేపీ రాజకీయాల గురించి తెలిసిన నితీశ్ తనపై దాడి జరగకముందే ప్రతిదాడి జరిపి తనను తాను రక్షించుకున్నారు. ఎన్డీఏకు గుడ్బై చెప్పి, ఆర్జేడీతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

బీజేపీ దృష్టి ఇప్పుడు టీడీపీపై పడిందా? తెర వెనుకనుంచి చంద్రబాబు అరెస్టు తతంగాన్ని నడిపిస్తోందా? అన్న సందేహాలు ప్రజల్లో, రాజకీయపక్షాల్లో తలెత్తుతున్నాయి. బీజేపీ అధిష్ఠానం, కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా ఇది జరిగే అవకాశమే లేదని వివిధ పార్టీల నేతలు అంటున్నారు కూడా. ఈ నేపథ్యంలో, దేశంలోని ప్రాంతీయపార్టీలు తమ మధ్య ఉన్న వైరుధ్యాలను పక్కనపెట్టి, బీజేపీతో సమష్టిగా తలపడితే తప్ప ఈ దాడిని ఎదుర్కోలేవు. ఇప్పటికే ఇండియా కూటమి రూపంలో ఐక్యత దిశగా ముందడుగు పడింది. దీనిని మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ ఉండాలి. అయితే, బీజేపీ దండయాత్రను ఎదుర్కోవటానికి పార్టీలు చేతులు కలిపితే సరిపోదు. పార్టీల కలయిక వల్ల తాత్కాలిక విజయాలు సాధ్యమవుతాయేమోగానీ శాశ్వత విజయం లభించదు

# వెస్లీ కో ఎడ్యుకేషన్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన..

11అక్టోబర్ మెదక్ జిల్లా ప్రతినిధి

. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అదేశాల మేరకు మరియు గౌరవ ఛైర్పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ పి. లక్ష్మీ శారద సూచనల మేరకు ముఖ్య అతిథిగా రిటా లాల్ చంద్ జూనియర్ సివిల్ జడ్జి , వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ మెదక్ నందు విద్యార్థిని విద్యార్థులతో "చైల్డ్ మారేజ్ ఫ్రీ ఇండియా కంపెన్' ఇంటర్ నేషనల్ డే ఆఫ్ గార్ల్స్ చైల్డ్" సందర్భంగా విద్యార్థులకు వివాహలకు కనీసం వయసు వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని వివరించారు మరియు చైల్డ్ ప్రొటెక్షన్ చైల్డ్ మారెజ్ ఆక్ట్ ల పైన విద్యార్థులందరితో "ప్లేల్ డ్ టు డు ఆల్ ఐ కెన్ టు ఇండ్ చైల్డ్ మారేజ్ సో దట్ ఇవెరిగర్ల్ ఇస్ సేఫ్ , ఫ్రీ అండ్ ఎడ్యుకేటేడ్ అని ప్రతిజ్ఞ చేయించారు. మైనర్ వివాహలు, కనీస వయసు రాకముందే పెళ్లి చేసుకుంటే దాని వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివరించారు మరియు వివిధ చట్టాల పైన అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమం లోవెస్లీ ఐ స్కూల్ హెడ్ మాస్టర్, పాఠశాల సిబ్బంది, న్యాయవాదులు శ్రీ మార్కం సిద్ధిరాములు, వి నర్సిములు, పోలీస్ సిబ్బంది, కార్పెడ్ ఎన్ జి ఓ సాక్రు బాయి, పి ఎల్ వి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదంతా బి.ఆర్.ఎస్ కుటుంబమే...




అక్టోబర్ 11 వేములవాడ

గ్రూపులు అనేది సృష్టించబడింది మాత్రమే కలిసికట్టుగా పనిచేసి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నదే మా అందరి లక్ష్యంరాబోయే రోజుల్లో మనోహర్ రెడ్డికి సముచిత కల్పించేందుకు నా వంతు కృషి చేస్తా తమదంత బి.ఆర్.ఎస్ కుటుంబమేనని, తమలో ఎలాంటి గ్రూపులు లేవని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు స్పష్టం చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో లక్ష్మీ నరసింహా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అందరం బి.ఆర్.ఎస్ జెండా నీడలో పని చేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. మనోహర్ రెడ్డికి కొంత అన్యాయం జరిగినా మాట వాస్తవమేనని, రాబోయే రోజుల్లో ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లతో మాట్లాడి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. మనోహర్ రెడ్డి అభిమానులు ఎవరు అధైర్యపడవద్దని, అందరం కలిసికట్టుగా పని చేసి కారు గుర్తు గెలుపునకు కృషి చేద్దామని, అందరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా మనోహర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించడం నా బాధ్యత అంటూ భరోసా కల్పించారు. అనంతరం 6వ వార్డుకు చెందిన పలువురు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరగా లక్ష్మీ నరసింహా రావు వారికి కండువా కప్పి ఆహ్వానించారు.